

# నవభూమి

# హైదరాబాద్

18 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:16

www.epaper.navabhoomi.in


# జంప్ జిలానీ

## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌పై బీఆర్ఎస్ నేతల ఫైర్

- మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌కు గుణపాఠం తప్పదు : కార్పొరేటర్ల హెచ్చరిక
- ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి శ్రీశైలంగౌడ్‌కు లేదు
- సంస్కారం లేని శ్రీశైలం గౌడ్‌కు అధికార పార్టీలో ఆదరణ లేదు
- 24 గంటల్లో ఎమ్మెల్యే వివేక్‌కు క్షమాపణ చేపట్టాలి: బిఆర్ఎస్ కార్పొరేటర్లు
- తమ్ముడిని కార్పొరేటర్‌గా గెలిపించుకోలేని నీకు ప్రజలో విలువలేదు
- వ్యాపారాలతో అభివృద్ధి చెందావ్ తప్ప, ప్రజల్లో విలువలేదు
- ప్రజల్లో నీకా లేకా ఎమ్మెల్యేకు విలువందో ప్రజలే తేల్చుతారు
- బిఆర్ఎస్ నాయకులను టచ్ చేస్తే,ప్రజా క్షేత్రంలో తిరుగవు
- బీఆర్ఎస్ కార్పొరేటర్లు,డివిజన్ నేతలు హెచ్చరిక



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17: ( నవభూమి ప్రతినిధి )** అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను అవమానించే విధంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యావంతుడు, వివేకానందుడు అయిన మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను విమర్అశించే స్థాయి నీది కాదన్నాను. ప్రజాక్షేత్రంలో నిత్యం ఉంటూ అందరితో ఆప్యాయంగా కలిసిమెలిసి మాట్లాడే నాయకుడు, మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కత్బుల్లాపూర్ ను వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు మూడు పర్యాయాలు గెలిపించారు. ఎన్నికల్లో సానుభూతి ఓట్ల కోసం ఎమ్మెల్యే గారి తల్లిదండ్రులను తిట్టినందుకు వారు కాస్త సహనాన్ని కోల్పోయారు. ఏది ఏమైనా ఒక వ్యక్తిపై చేయి చేసుకోవడం మంచిది కాదు అనే సంస్కారంతోనే ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ 24 గంటల్లో క్షమాపణ చెప్పి తన వివేకాన్ని చాటుకున్న నాయకుడు మా ఎమ్మెల్యే.

నిత్యం ఉరుకులు, పరుగులతో జనంలో తిరిగే నాయకుడు మా ఎమ్మెల్యేను భగాయించడం తర్వాత ముందు నువ్వు పొద్దున ఆయనతో ప్రజల్లో పరుగులు చేసిన చాలు. మేమే గనుకభగాయించాలని అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా మీ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తిరగలేదు. ఇప్పటికే ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా జనంలో ముఖం లేకుండా దొంగ చాటున తిరుగుతున్నారు. ఒకసారి ప్రజాక్షేత్రంలోకి రండి. ప్రజలు ఎవరిని భగా ఇస్తారో మీకే తెలుస్తుంది. దమ్ముంటే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించండి. 100 సీట్లు గెలవడం ఖాయం. పాలన చేతకాక ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను అరెస్టు చేస్తే ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మద్దతు తెలుపుతూ పోలీస్ స్టేషన్లనేముట్టడించారు ఆరు గ్యారెంటీలలో తులం బంగారం ఏమైంది. దీనిపై మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించరు.భాష గురించి కూన శ్రీశైలం గౌడ్ ఎలా మాట్లాడుతారో.మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎలా మాట్లాడుతారో ప్రజలకు బాగా తెలుసు. పల్లీలు, అమ్ముకునే వ్యక్తిత్వం నీది శ్రీశైలం గౌడ్.

మా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని అడుగు మా నాయకుడు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద భాష ఏమిటనేది. పోచారం శ్రీనివాస్ రెడ్డియే 119 మంది ఎమ్మెల్యేలలో మంచిగా మాట్లాడే ఎమ్మెల్యే కెపీ.వివేకానంద్ అని కితాబులిచ్చారు. ఒకసారి కార్పొరేషన్ చైర్మన్, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసి మీ తమ్ముడిని ఒక కార్పొరేటర్ గా గెలిపించుకోలేని అసమర్ధ నేతవు.నీవు రైతు రుణమాఫీ జరగలేదని మేడ్చల్లో రైతు చనిపోతే మీరు ఏమి చేస్తుర్రు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిర్రా. ముందు మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించండి. . బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నచోట మీరు మొదట ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధిపై మాట్లాడి తర్వాత కొట్లాడండి. అధికార పార్టీలో ఉన్న నీకు ఆదరణ లేదు. మా నాయకుడు,ఎమ్మెల్యే వివేకానంద్ గారి తల్లిదండ్రులను నీ నోటి దూలకొద్ది కావాలనే రెచ్చగొట్టారు. మా అన్న పాండు పుణ్యమా అని నీవు ఈరోజు ఇన్ని వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందావు. . సొంత లాభానికి కాదు... సంక్షేమం కోసం వచ్చిన నాయకుడు, మా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక వేలు మనం చూపిస్తే. మనల్ని నాలుగు వేళ్ళు చూపిస్తాయి అనేది మీరు మరిచారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులను టచ్ చేస్తే మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో తిరగనియ్యం.ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఉద్యమ కారులు సంపత్ మాధవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యువ నాయకులు శౌకత్, నదీమ్ రాయ్, సతీష్, ఇస్మాయిల్, మూసా ఖాన్, మెట్ల శ్రీను, యేసు, ఆటో బలరాం, బాల మల్లేష్, కాలే గణేష్, జునైద్ పాల్గొన్నారు





# రాసి పెట్టుకో

- రాజీవ్ విగ్రహం తొలగిస్తాం: కేటీఆర్ హెచ్చరిక
- నీకిష్టమైతే జూబ్లీ హిల్స్‌లో నీ ఇంట్లో పెట్టుకో...
- అంతేకానీ తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట కాదు
- సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** 'తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి.. ఆ తల్లి ఆత్మను అవమానించావ్! మేం అధికారంలోకి వచ్చాక సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తాం. నీకిష్టమైతే జూబ్లీ హిల్స్‌లోని మీ ఇంట్లో పెట్టుకో! గణేశ్ నిమజ్జనం రోజు చెబుతున్నా.. రాసిపెట్టుకో... రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం ముందు నుంచి తొలగిస్తాం'అని సీఎం రేవంత్ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు.

అనంతరం సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని తాము నిర్ణయించిన స్థలంలో ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ సర్కారు రాజీవ్ విగ్రహం పెట్టిందన్నారు. 'రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టారని అంటున్నావు. కంప్యూటర్‌ను కనిపెట్టిన చార్లెస్ బాబేజ్ ఆత్మ బాధపడుతుందని నీకు తెలియదు'అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. మన దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసింది రాజీవ్ కాదని, 1955లో టాటా గ్రూప్ సంస్థ పరిచయం చేసిందన్నారు.

రాష్ట్రంలో సరైన పాలనే లేదని, అలాంటిది కాంగ్రెస్ నేతలు ఈ రోజును ప్రజా పాలనా దినోత్సవమంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని, ఒక్క నెలలో 30 హత్యలు జరిగినట్లు వార్తలు వచ్చాయన్నారు.

రాష్ట్రానికి హెూం మంత్రిని పెట్టి శాంతిభద్రతలు కాపాడాలన్నారు. 'బిల్లులు చెల్లించక పోలీసుల వాహనాల్లో పెట్రోలు పోయించుకోలేని పరిస్థితి, సర్కారు బడుల్లో చాక్‌పీసలు కొనలేని పరిస్థితి. గురుకులాలు, వసతి గృహాల బిల్లుల పెండింగ్‌తో విద్యార్థులు అవస్థ పడుతున్నారు. నోరుంది కదా అని 9 నెలల పాటు కేసీఆర్‌ను దూషించడమే పనిగా పెట్టుకున్నావ్.. ఇప్పటికైనా పాలనపై దృష్టిపెట్టు' అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.

# మల్లారెడ్డి వర్సిటీకి నేడో, రేపో నోటీసులు

**హైదరాబాద్-నవభూమి:** డీమ్డ్ యూనివర్సిటీగా మారిన మల్లారెడ్డి మెడికల్ కాలేజీ వ్యవహారంలో కొత్త ట్విస్ట్ బయటపడింది. కాళోజీ హెల్త్ వర్సిటీ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) తీసుకోకుండానే యూజీసీ నుంచి డీమ్డ్ యూనివర్సిటీ హెూదా తెచ్చుకున్నట్లు వైద్యశాఖ గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున ఆ డీమ్డ్ వర్సిటీకి నోటీసులకు పంపేందుకు రంగం సిద్ధమయింది. నేడో రేపో ఆ యూనివర్సిటీకి సర్కారు నుంచి శ్రీముఖం వెళ్లే అవకాశం ఉంది. వైద్యవిద్య ప్రవేశాలు ప్రారంభమయ్యాక డీమ్డ్ హెూదా తెచ్చుకోవడంతో రాష్ట్ర విద్యార్థులకు దక్కాల్సిన 320 ఎంబీబీఎస్ సీట్లకు ఎసరుపడింది. దీనిపై కూడా హైకోర్టును ఆశ్రయించే యోచనలో సర్కారు ఉన్నట్లు సమాచారం. మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ వ్యవహారంపై బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. వాస్తవానికి మెడికల్ కాలేజీలకు యూజీసీకి అసలు సంబంధం ఉండదని, అనుమతులు, పర్యవేక్షణ వ్యవహారాలన్ని జాతీయ వైద్య మండలినే చూస్తుందని వైద్యవర్గాలు వెల్లడించాయి. ఒకవేళ ఏదైనా మెడికల్ కాలేజీ డీమ్డ్ హెూదా కోసం దరఖాస్తు చేసుకుంటే, ఆ కాలేజీ అప్పటికే అనుబంధంగా ఉన్న హెల్త్ యూనివర్సిటీ నుంచి ఎన్‌వోసీ తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి.

## గణనాథుడి పూజల్లో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి , సెప్టెంబర్ 17 , (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ శ్రీ స్వామి వివేకానంద నగర్ సేవా సమితి కమిటీ సభ్యులు జీ.వి. ప్రసాద్, పులి గోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపానికి కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. పూజ అనంతరం అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఆడబాల షణ్ముఖ, గడ్డం వీర, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన బిజేపి నాయకులు భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ%శీ% సందర్బంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లోనార్లకంటిదుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,అంజయ్య,వీరేశం,లక్ష్మి శ్రవణ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని తేది: 17. 09. 2024 రోజున ఉ.9.30 గం౹౹లకు పురపాలక సంఘం, కొంపల్లి కార్యాలయము ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించబడినది. తదుపరి దూలపల్లి వార్డు కార్యాలయం యందు ఉ.10.00 గం౹౹లకు జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమములో గౌరవ చైర్ పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ గారు, వైస్ చైర్-పర్సన్ శ్రీ రాత్లవాత్ గంగయ్య నాయక్ గారు, మున్సిపల్ కమిషనర్ శ్రీ కె.శ్రీహరి గారు, మేనేజర్ శ్రీ ఎస్ వెంకటేశం గారు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్వచ్చతహి సేవ కార్యక్రముంలో బాగంగా ప్రజాప్రతినితులు, కార్యాలయ సిబ్బంధి మరియు కాలినీల ప్రజలతో స్వచ్చ ప్రతిజ్ఞ చేయుట%శీ% జరిగింది.

# విద్యానగర్ కాలనీ గణేష్ లడ్డు ధర రూ.2 లక్షలు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 17:** చందానగర్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ కాలనీ గణేష్ లడ్డూ ధర రూ.2 లక్షలు పలికింది. విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి కాలనీలోని వినాయక మండపంలో ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద మంగళవారం మధ్యాహ్నం అన్న సమారాధన గావించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం చేపట్టిన వినాయకుడి లడ్డూ వేలం పాట పోటా పోటీగా సాగింది. ఇప్పటి వరకు జరిగిన వేలం పాటలో అత్యధికంగా రూ.2 లక్షలకు విఘ్నేశ్వరుడి లడ్డూను విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లన్నగారి శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూను దక్కించుకున్న శ్రీనివాసరెడ్డి దంపతులను కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి కుటుంబానికి గణేష్ లడ్డూను అందజేశారు. అనంతరం విగ్నేశ్వరుని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఏర్పాటుచేసి కాలనీ వీధుల్లో ఘనంగా ఊరేగించి నిమజ్జనం గావించారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌పై

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆగ్రహం

- కుత్బుల్లాపూర్ గల్లీల్లో వివేక్‌ను ఉరికిచ్చి కొడుతాం
- మా సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకో





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** టిడిపిలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి పిరాయించిన నీకు మా నాయకులపై మాట్లాడే అర్హత లేదనీ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు నువ్వు నాపై దాడికి వచ్చినవ్... నాకు సంస్కారం ఉండి నీపై తిరిగి దాడి చేయలేదు. రాష్ట్రంలో భద్రత గురించి నువ్వా మాట్లాడేదినీ భాష వ ా ం ్ ు ు క ో క ్ ఎ ో త ే కుత్బుల్లాపూర్లోతిరగనియ్యం లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవము

- ముఖ్య అతిథి మాజీ స్పీకర్ మధుసూదనాచారి





**నవభూమి ప్రతినిధి ఎల్బీనగర్** ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహణ విశ్వ సృష్టికర్త అయిన విశ్వ భగవానుడు యావత్ ప్రపంచం మొత్తం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ యజ్ఞ నిర్వహణ 18 సంవత్సరాల కానుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం మొత్తంలో విశ్వకర్మ యోజన నామకరణం చేసి గుర్తించిన గొప్ప మహోన్నతుడు నరేంద్ర మోడీ గారు అని కొనియాడారు విశ్వకర్మలను గుర్తించినది నరేంద్ర మోడీ సృష్టికర్తలుగా నవతరానికి తెలియజేశాడు నిర్వహణ కమిటీ బాధ్యతాయుతంగా యజ్ఞాన్ని ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేసినాము ఈ మహోత్సవానికి సుమారు 5000 మంది భక్తులు పాల్గొన్నారు మా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము కూడా చాలా చక్కగా నిర్వహించాము ఈ కమిటీలు అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి నా రోజు కొండలాచారి యజ్ఞ కమిటీ కోశాధికారి చెన్నూరు సింహాద్రి చారి జిల్లా విశ్వబ్రహ్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి ప్రచార కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి కోశాధికారి పోలోజు రమేష్ చారి ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన దినోత్సవం

## ■ అమరులైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్, సెప్టెంబర్ 17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ బానిస సంకెళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఇదే హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. తెలంగాణ అంటే త్యాగం... ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆ నాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నా. తెలంగాణ ప్రజలకు "ప్రజా పాలన దినోత్సవ" శుభాకాంక్షలు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటి వరకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంబోధిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం. స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలుచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించింది. అందుకే... ఈ శుభదినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ... "ప్రజా పాలన దినోత్సవం" గా నామకరణం చేశాం..ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష... వారి ఆలోచన. ఇది నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. మనం జాగ్రత్తగా గమనిస్తే... తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. పిడికిలి పోరాటానికి సింబల్... తెలంగాణలో అన్ని జాతులు, అన్ని కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం ఇందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17ను కొందరు వివాదాస్పదం చేసే ప్రయత్నం చేయడం క్షమించరాని విషయం. బిగించిన పిడికిలి కొండలన్నైనా పిండి చేయగలదు. ఐక్యంగా, సమైక్యంగా ఉండే తెలంగాణకు బిగించిన పిడికిలికి ఉన్నంత శక్తి ఉంది. ది నాలుగు కోట్ల ప్రజల పిడికిలి.... ఇది ఎప్పటికీ అలాగే ఉండాలి. పెత్తందార్లపై, నియంతలపై ఈ పిడికిలి ఎప్పటికీ పోరాట సంకేతంగా ఉండాలి. గడచిన పదేళ్లలో తెలంగాణ నియంత పాలనలో మగ్గిపోయింది. ఆ బానిస సంకెళ్లను తెంచడానికి మాకు స్ఫూర్తి సెప్టెంబర్ 17. నేను పీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజలకు మాట ఇచ్చాను. తెలంగాణను నియంత పాలన నుండి విముక్తి చేస్తానని చెప్పాను. గజ్వేల్ గడ్డ మీద 2021 సెప్టెంబర్ 17 నాడు "దళిత – గిరిజన ఆత్మగౌరవ దండోరా" మోగించినం. 2023 డిసెంబర్ 3 నాడు తెలంగాణకు స్వేచ్ఛను ప్రసాదించడంలో మాకు స్ఫూర్తి నాటి సాయుధ పోరాటమే. మా ఆలోచన, మా ఆచరణ ప్రతీది ప్రజా కోణమే. అందుకే ఈ శుభ దినాన్ని "ప్రజా పాలన దినోత్సవం" గా అధికారికంగా నిర్వహిస్తున్నాం.ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలి. బాధ్యతగా ఉండాలి... ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలి. అమరుల ఆశయాలు ఉండాలి... యువత ఆకాంక్షలు ఉండాలి. మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. పదేళ్లలో విధ్వంసమైన తెలంగాణను సాంస్కృతికంగా, ఆర్థికంగా పునరుజ్జీవం చేయాల్సిన అవసరాన్ని మేం గుర్తించాం.తెలంగాణ సంస్కృతి అంటే మా ఇంటి సంస్కృతి, తెలంగాణ అస్థిత్వం అంటే మా కుటుంబ అస్థిత్వం అని గత పాలకులు భావించారు. తెలంగాణ జాతి తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉ ందని భ్రమించారు. మన సంస్కృతిని, మన స్వాభావిక లక్షణాన్ని అర్థం చేసుకునే ఉద్దేశం వారికి లేదు. నిజాంనే మట్టికరిపించిన చరిత్ర తెలంగాణకు ఉన్నదన్న విషయం విస్మరించారు. మీ బిడ్డగా తెలంగాణ గుండె చప్పుడు తెలిసిన వాడిగా... అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికాను. అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టినం. తెలంగాణ రాష్ట్ర సంక్షిప్త నామం %ఖా% ను %ఒ+% గా మార్చాం. ఇది కేవలం అక్షరాల మార్పు కాదు... ప్రజల ఆకాంక్షల తీర్పు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఇటీవలే తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేసుకున్నాం. డిసెంబర్ 9 నాడు మన తల్లి విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా జరపబోతున్నాం. తెలంగాణ సాంస్కృతిక సారథి గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాం. కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం. ఇలా... ప్రతి ఆలోచనలో తెలంగాణ సాంస్కృతిక పూర్వ వైభవం దిశగా సాగుతున్నాం. గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు. 7 లక్షల కోట్ల అప్పు... ప్రతి నెలా 6 వేల 500 కోట్ల మేర అసలు, వడ్డీ కలిపి బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో మేం బాధ్యతలు స్వీకరించాం. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడం ఒక సవాల్‌గా స్వీకరించాం. అప్పుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. ఆదాయ లీకేజీలు అరికట్టాం. కేంద్రం నుండి మన హక్కుగా రావాల్సిన ప్రతి పైసా తెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయంలో భేషజాలకు పోకుండా నేనే స్వయంగా పలు సార్లు ఢిల్లీ వెళ్లా.. ప్రధాన మంత్రితో సహా కేంద్ర మంత్రులందరినీ కలిసి, వినతి పత్రాలు ఇస్తున్నాం. నా ఢిల్లీ పర్యటనల మీద కొందరు విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేనేం ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు... పని చేసే ముఖ్యమంత్రిని. నా స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో నేను ఢిల్లీకి వెళ్లడం లేదు.ఢిల్లీ ఏ పాకిస్తాన్ లోనో, బంగ్లాదేశ్ లోనో లేదు... అది మన దేశ రాజధాని. ఇది ఫెడరల్ వ్యవస్థ. రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అనేక అంశాలుంటాయి. రాష్ట్రం నుండి మనం పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు కడుతున్నాం. అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మన హక్కు. ఆ హక్కుల సాధన కోసం ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళతా. ఇటీవల 16వ ఆర్థిక సంఘం ముందు కూడా గట్టిగా మన వాదనలు వినిపించాం. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాం.మన రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్" గా బ్రాండ్ చేస్తున్నాం. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నం. ఇటీవల బేగరి కంచె వద్ద ఫోర్త్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. మూసీ సుందరీకరణ హైదరాబాద్ రూపు రేఖలను మార్చి వేస్తుందనడంలో సందేహం లేదు. ఈ ప్రాజెక్టు కేవలం పర్యాటక ఆకర్షణ మాత్రమే కాదు... వేలమంది చిరు, మధ్య తరగతి వ్యాపారులకు ఒక ఎకనామిక్ హబ్‌గా తీర్చి దిద్దబోతున్నాం.తెలంగాణలో యువ వికాసం కోసం ప్రజా ప్రభుత్వం ద్విముఖ వ్యూహంతో ముందుకు వెళుతోంది.ఒకవైపు గడచిన పదేళ్లుగా రాష్ట్రానికి పట్టిన మత్తును వదిలిస్తున్నాం. మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా ఉంటున్నాం. – న్యాబ్ ను బలోపేతం చేశాం. మరోవైపు క్రీడలను ప్రోత్సహిస్తున్నాం.పారాలింపిక్స్‌లో పతకాలు సాధించిన తెలంగాణ బిడ్డలను ఘనంగా గౌరవించుకున్నాం. ఇటీవలే ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించుకున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో యువతలో నైపుణ్యాలకు పదును పెడుతున్నాం... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇవ్వబోతున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక కీలక మలుపు కాబోతోంది. క్రీడలు సమాజ వికాసంలో కీలక పాత్ర పోషిస్తాయని మేం నమ్ముతున్నాం. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్‌గా మాత్రమే కాదు... క్లీన్ స్టేట్‌గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. నేను గతంలో చెప్పినట్టు ఆర్థిక, సాంస్కృతిక పునరుజ్జీవం మాత్రమే కాదు....ఓర్యావరణ పునరుజ్జీవనం కూడా జరగాల్సిన అవసరం ఉంది. అందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు లేక్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్.. ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ళ పాలకుల పాపమే. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం.చెరువులు, నాలాలు కాపాడుకోకపోతే భవిష్యత్ తరాలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇటీవల కేరళలో ప్రకృతి విలయ తాండవం మనం చూశాం. వేలాది ప్రాణాలు ప్రకృతి ప్రకోపానికి బలయ్యాయి. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదు. హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు... స్వార్థం లేదు. అదొక పవిత్ర కార్యం.... ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం....దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలి. కొందరు భూ మాఫియాగాళ్లు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు.ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుంది. ఇది నా భరోసా.... ప్రజలు సహకరించాల్సిందిగా కోరుతున్నా. ప్రజా సంక్షేమం విషయంలో కాంగ్రెస్‌కు ట్రాక్ రికార్డు ఉంది. సంక్షేమం విషయంలో మా రికార్డును మేమే తిరగ రాస్తున్నాం. మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగిస్తే... గత పాలకులు పదేళ్ల కాలంలో కేవలం లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయలేకపోయారు. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేశాం. ఆరు నెలల వ్యవధిలో 18 వేల కోట్ల రూపాయలు, 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా!? ఇదీ రైతుల విషయంలో మా కమిట్‌మెంట్. మన ఆడబిడ్డలు 87 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లబ్ధిని పొందారు. దీనివల్ల వాళ్లకు 2,958 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఈ పథకం మొదలు పెట్టాం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచాం. ఆడబిడ్డలకు 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి 43 లక్షల కుటుంబాలకు మేలు చేశాం. దీని కోసం ఇప్పటి వరకు 282 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తం చెల్లించాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఈ పథకంలో 49 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. దీని కోసం ఇప్పటి వరకు 965 కోట్ల రూపాయల మేర సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈ ఏడాది 4,50,000 ఇళు







నిర్మించబోతున్నాం. ప్రతి ఇంటి నిర్మాణానికి ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నాం. స్థలం లేని వారికి స్థలం కూడా ఇవ్వాలన్న ఆలోచన చేస్తున్నాం. నేతన్నల కోసం ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ప్రారంభించుకున్నాం. దీనికి తెలంగాణ ఉద్యమ దిక్సూచి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు తెలంగాణ విద్యా కమిషన్‌ను ఇటీవలే ఏర్పాటు చేశాం. యువతకు శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటికి పునాదిరాయి వేశాం. నిరుద్యోగుల భవిష్యత్‌కు భరోసానిచ్చే ప్రయత్నం మొదల్కైంది. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి యువతకు భవిష్యత్ పై ఆశలు చిగురింపజేశాం. గ్రూప్ 1 ప్రాథమిక పరీక్షలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. 11,062 పోస్టులతో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నిర్వహించాం. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నాం. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇందిరా మహిళాశక్తి పథకం ప్రారంభించాం. వచ్చే ఐదేళ్లలో 63 లక్షల మంది ఆడబిడ్డలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని సంకల్పించాం.మా మానిఫెస్టోలో చెప్పినట్లుగా మరణించిన గల్ఫ్ కార్మికుల కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నాం. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ గురుకులాల్లో ఉచిత విద్యను అందివ్వబోతున్నాం. గల్ఫ్ కార్మికులు, ఇతర దేశాల్లో పనిచేస్తున్న మనవారి సమస్యలు వినడానికి... సత్వర పరిష్కారానికి ప్రజాభవన్‌లో "ప్రవాసీ ప్రజావాణి కేంద్రం" ఏర్పాటు చేస్తున్నాం. వీటితో పాటు గల్ఫ్ కార్మికుల సమస్యల అధ్యయనానికి, వాటి పరిష్కారాల కోసం ఒక కమిటీని వేసి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తాం. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. సెప్టెంబర్ 17 ఇకపై ప్రజా పాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే... మా కార్యాచరణ.

## కుత్బుల్లాపూర్ -గాజులరామారం సర్కిల్ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేసి వేసిన డిప్యూటీ కమిషనర్లు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిల్ లో కుత్బుల్లాపూర్తె,గాజులు రామారం తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం పురస్కరించు 17,న జాతీయ జెండాను వందన కార్యక్రమం నిర్యహించటం జరిగినది. వి.నర్సింహా డిప్యూటీ కమీషనర్, కుత్బుల్లాపూర్ సర్కిల్-25, %+నవీజ% జాతీయ జండా ను ఎగురవేయడం జరిగింది. గాజులు రామాపురం సర్కల్ కార్యాలయం ముందు కమీషనర్ మల్లారెడ్డి జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ అందరు అధికారులు సిబ్బంది పాలించారు.

## ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్' మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం

### వేడుకలలో పాల్గొని అమరవీరుల స్థూపానికి పూలమాలలతో నివాళులు అర్పించిన మెట్టు



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి)**- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలలో భాగంగా హైదరాబాద్ లోని అమరవీరుల స్థూపానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ. రేవంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే దానం నాగేందర్, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్'మెట్టు సాయికుమార్ పాల్గొని అమరవీరుల స్థూపానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

## మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 17**: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించు కొని మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్,తాసిల్దార్ కార్యాలయంలో యుడిసి అభిరామ్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకటేష్,ఎంఈఓ కార్యాలయంలోఎంఈఓ ప్రభాకర్,ఏవో కార్యాలయం లో ఏవో ఎం రాధ, ఎర్రుపాలెం సొసైటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు,జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.నిజాం పాలన నుండి తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా దాస్య విముక్తి పొంది స్వేచ్ఛ పాలన దిశగా తెలంగాణ ఏర్పడి భారత దేశంలో అంతర్భాగమైన సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నది.

## సోనియాగాంధీ మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు

- వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు
- తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో కలసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాలాభిషేకం





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** సోనియాగాంధీ మెప్పు కోసమే సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గోవింద్ హెూటల్ చౌరస్తా శుభోదయం కాలనీ ఎల్లమ్మ బండ రోడ్డు లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, కార్యకర్తల తో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రొజాదేవి మాట్లాడుతూ బిఆర్ఎస్ అది నేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న స్థలాన్ని పవిత్ర భూమిగా మార్చాలని జూన్ 2023 డిజైన్ కి కూడా పంపించడం జరిగిందన్నారు. ఎలక్షన్స్ రావడంతో పెట్టలేక పోయారని అనిచెప్పారు. డిసెంబర్ 9 ప్రకటన అనేది కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చొని ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన తర్వాత తప్పని పరిస్థితుల్లో ఆరోజు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించారని, తరువాత సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటన వలన సుమారు1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాలుకల దోరణి ప్రదర్శిస్తూ..డిసెంబర్ 9 తరువాత ప్రకటన తో 1200 మంది ఉద్యమకారులు చనిపోవడానికి కారణం సోనియా గాంధీ అని, బలిదేవతా అని ఆనాడే స్వయంగా ప్రకటించారని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత అని మాట మార్చినట్టు మండి పడ్డారు. రేవంత్ రెడ్డి టిడిపి పార్టీలో శాసన సభ్యులుగా ఉన్నప్పుడు ప్రతిపక్షం లో ఏదైనా మాట్లాడుతాం కానీ..అన్నాడు కేసీఆర్ తెలంగాణ సాధించడంలో ఆయన శ్రమ ఎంతో ఉందని కొనియాడిన విషయం గుర్తు చేశారు. ఇప్పుడేమో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయలేదని దుమ్మెత్తి పోయడం ఒక ముఖ్యమంత్రి హెూదాలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లా కాకుండా..ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా చేయకుండా తనకు ఇష్టం వచ్చిన విధంగా చేస్తున్నారన్నారని మండిపడ్డారు. ప్రజలు గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, మధు, పర్వతాల సతీష్, జగదీష్ గౌడ్, శ్రీనివాస్ సాగర్, బాబు, రవీందర్రావు, విద్యాసాగర్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్, యాదయ్య, అరుణ్, ప్రవీణ్ యాదవ్, రంజిత్, సంపత్, మధు, సంతోష్, శ్రీనివాస్, రవి, నవీన్ చానప్ప, సోమయ్య, సంతోష్ నవీన్, వినయ్, హరీష్, మాధవి రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవీ రంగారావు

- ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గణేష్ మండపాలను స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వెంకటేశ్వర్ నగర్, రోడ్ నెంబర్ 5 రామకృష్ణ నగర్, రోడ్ నెంబర్ 25 రిక్షా పుల్లర్స్ కాలనీ, సంతోషి మాత టెంపుల్ కమాన్ వెంకటేశ్వర నగర్ దగ్గర, రోడ్ నెంబర్ 5 వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్, సరస్వతి శిశు మందిర్ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్, మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్, మాధవరం నగర్ కాలనీ బి%డ%సి బ్లాక్, నాగదేవత టెంపుల్ చైతన్య నగర్,లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదే విధంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వారికి స్వామి వారి లడ్డు ప్రసాదమును అందజేశారు.

### అసలు వ్యక్తికి బదులు నకిలీ వ్యక్తి పరీక్ష రాసిన కేసులో

## యువతికి జైలుశిక్ష, జరిమానా

**కొత్తగూడెం లీగల్ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** అసలుకు బదులు నకిలీ వ్యక్తి 10వ తరగతి పరీక్షలు వ్రాసిన కేసులో యువతికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన నీరుకొండ షాహాజీ బాబు చీఫ్ పరీక్షల విభాగం పదవ తరగతి రాంనగర్ కు చెందిన ఎస్ఆర్ డిజిటల్ స్కూలు సెంటర్ నందు ఇన్స్పెక్షన్ చేయు చుండగా బానోతు రమేష్ ఇన్విజిలెటర్‌కు అనుమానం రాగా పరిశీలించుచుండగా రూమ్ నెంబరు 19 నందు రాచాబంటి శేషమణి కి బదులు ఈ. అనూష అనే మైనరు పరీక్ష వ్రాయచుండగా అనుమానం వచ్చి విచారించగా దొరికిపోయి నిజము ఒప్పుకున్నదని శేషమణి కి సంబంధించిన హాల్ టికెట్, ..

# తెలంగాణ తల్లిని అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదు: బిఆర్ఎస్ శ్రేణులు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17: ( నవభూమి ప్రతినిధి)** నియోజక వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాల నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. సూరారం డివిజన్ పరిధిలో ఈ రోజు ఉదయం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ,ఎంఎసీ శంబీపూర్ రాజ్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గౌడ్ , సూరారం డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషకం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ,డివిజన్ నాయకులు, సిద్ధిక్, టాక్ లక్ష్మణ్, ఫెరోజ్, శివ గుప్తా, లక్ష్మణ్, జమిల్, సాజిద్, విట్టల్, కిరణ్, మహిళలు నాయకురాలు, హేమలతారెడ్డి, సుభద్ర, శైనా బేగం కవిత తార బాయ్, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.

**తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద-** ఈరోజు కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మనగర్ ఫేజ్ 2 తెలంగాణ తల్లి విగ్రహం వద్ద 131 %డ% 132 డివిజన్లకు చెందిన నాయకులు మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కిషోర్ చారి, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కుంటి మల్లేష్, జలిగం రాకేష్, వెంకటేష్, సాయి పాల్గొన్నారు.









# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ధ్యేయం

- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి
- కలెక్టరేట్‌లో అట్టహాసంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు






**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి):** రైతులు, మహిళలు, యువకుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాల సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన ఆయన ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్, రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుతామని ముందే ప్రకటించామని, ఇప్పుడు మాట నిలబెట్టుకున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కే లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.






# యువత క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను చేరుకోవాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి):** గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను చేరుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో తొర్రూర్ ప్రీమియర్ లీగ్ 2024 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆయన మంగళవారం రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి విజేతలకు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమ యాన్ని వృథా చేసుకోకుండా చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడల పట్ల యువతను మరింతగా ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, నాయకులు గోపాల్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో డాక్టర్ అవిజేమ్స్





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పోత్రు జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఇట్టి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గౌతమ్ పోత్రు జిల్లా పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మరియు కుత్బులపూర్ సీనియర్ నాయకులు డాక్టర్అ.విజె జేమ్స్, పండారి , అనిల్ రెడ్డి, అంజలీ యాదవ్, గడ్డం రాజేందర్ రెడ్డి, నాగరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# హైదర్ నగర్ గణేష్ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గణేషుని వద్ద ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లపూర్ సొసైటీ లో వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తో పాటు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, నిజాంపేట్ మాజీ సర్పంచ్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అప్పిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి బాబు, అష్రాఫ్, కరీం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణనాధుల నిమజ్జనం

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 17:** వినాయక చవితిని పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణనాధులను మంగళవారం 11వ రోజు మండల పరిధిలో అన్ని గ్రామాలలో నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.గణేశుని శోభాయాత్రను ఉత్సవ కమిటీలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు.గణనాధులను ప్రత్యేక వాహనంలో ఉంచి ప్రత్యేక అలంకరణతో ఊరేగింపుగా గంగమ్మ ఒడికి చేర్చారు. కోలాటం,డీజే సౌండ్ సిస్టం, డప్పు వాయిద్యాలతో చిన్నలు,పెద్దలు కోలాహలంగా శోభాయాత్రలో పాల్గొన్నారు.ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామాలలో ఎటువంటి వివాదాలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట వ్యాపారం

- కుషాయిగూడ అంతిమ సంస్కారాలు అన్నీ కష్టాలే...
- మనిషి చస్తే దహనానికి ప్యాకేజీల పేరుతో వేధింపులు..
- చాలీ చాలని కట్టెలతో అంతిమ దహన సంస్కారాలు..



**కాప్రా, సెప్టెంబర్ 17,(నవభూమి న్యూస్):** కుషాయిగూడ శాంతి వనం లో చావును కూడా శాంతిగా చేయలేకపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుషాయిగూడ స్మశాన వాటిక పేరు శాంతివనమైనప్పటికీ ఇక్కడ మొత్తం అశాంతికి నిలయం గా మారిపోయింది. తాగుబోతులకు అడ్డాగా మారిపోయింది. ఎవరైనా చనిపోతే అంతిమ దహన సంస్కారాలు చేయాలంటే స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట దోచుకుంటారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి ఒక్కో చావుకు రూ. 25 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చాలీ చాలని కట్టెలతో అంతిమ దహన సంస్కారాలు చేస్తున్నారని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ మేరకు మంగళవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట రూ. 25 వేల నుంచి రూ.40 వేల రూపాయలు చెల్లించుకోలేక అనేక కుటుంబాలు గోసపడుతున్నాయని వివరించారు. చాలీచాలని కట్టెలతో అధ్వానంగా అంతిమ సంస్కారాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కుషాయిగూడ స్మశాన వాటిక నిర్వహణ పై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# సెప్టెంబర్ 17, వారసులు ఎర్ర జెండా బిడ్డలే

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్





**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి )** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ శుభం హొటల్ దగ్గర సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించి పార్టీ జెండాని సీనియర్ నాయకులు జి వెంకన్న గారు ఆవిష్కరించినా అనంతరం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు దొరల జాగీర్దార్ల నిరంకుశ పరిపాలనపై తుపాకీ ఎక్కుపెట్టి బాంచన్ దొర కాలు మొక్కుతా అనే చేతుల తోటే బందుకు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టులదని అలాంటి చరిత్రను వక్రీకరించి కొంతమంది మతోన్మాద శక్తులు ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల తిరుగుబాటుగా చిత్రీకరిస్తున్నారని ఇంకో బూర్జువా వర్గం తెలంగాణను విముక్తి చేసింది సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని పటేల్ సైన్యం అని వక్రీకరిస్తున్నారని తెలంగాణన విముక్తి కొరకు భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం రావి నారాయణరెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి నల్ల నర్సింలు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి నిజాం సర్కార్ మెడలు వంచి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచి 4000 మంది ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులేనని అలాంటి త్యాగాల్ని సమాజం గుర్తు పెట్టుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక కర్షక పేదలను సమీకరించి తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న పార్టీ మండల కమిటీ సభ్యులు పి అంజయ్య పార్టీ నాయకులుకే. శ్రీనివాస్ కరుణాకర్ దుర్గా నాయక్ భాష కృష్ణ ఏసు సత్యం తదితరులు పాల్గొన్నారు

# విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహొత్సవం

- ముఖ్య అతిథి మాజీ స్పీకర్ మధుసూదనాచారి

**ఎల్బీనగర్ –నవభూమి ప్రతినిధి:** ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి యజ్ఞ మహొత్సవము అంగరంగ వైభవంగా నిర్వహణ విశ్వ సృష్టికర్త అయిన విశ్వ భగవానుడు యావత్ ప్రపంచం మొత్తం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ యజ్ఞ నిర్వహణ 18 సంవత్సరాల కానుండి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నాము భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశం మొత్తంలో విశ్వకర్మ యోజన నామకరణం చేసి గుర్తించిన గొప్ప మహొన్నతుడు నరేంద్ర మోడీ గారు అని కొనియాడారు విశ్వకర్మలను గుర్తించినది నరేంద్ర మోడీ సృష్టికర్తలుగా నవతరానికి తెలియజేశాడు నిర్వహణ కమిటీ బాధ్యతాయుతంగా యజ్ఞాన్ని ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేసినాము ఈ మహొత్సవానికి సుమారు 5000 మంది భక్తులు పాల్గొన్నారు మా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము కూడా చాలా చక్కగా నిర్వహించాము ఈ కమిటీలు అధ్యక్షులు మల్లోజు నరేష్ చారి యజ్ఞ కమిటీ ప్రధాన కార్యదర్శి నా రోజు కొండలాచారి యజ్ఞ కమిటీ కోశాధికారి చెన్నూరు సింహాద్రి చారి జిల్లా విశ్వబ్రహ్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి ఎల్బీనగర్ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు నాగోజు రామాచారి అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి ప్రచార కార్యదర్శి ఆందోజు శ్రీనివాస చారి కోశాధికారి పోలోజు రమేష్ చారి ప్రచార కార్యదర్శి దార్ల శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు



## విఘ్నేశ్వరుడికి పూజలు, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కెఎం ప్రతాప్





**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 16:( నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సిపిఆర్ కాలనీలో, దత్త సాయి రెసిడెన్సి వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద,వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కె.యం.ప్రతాప్ విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దత్త సాయి రెసిడెన్సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ.ఎన్. మూర్తి,పరమేశ్వర్, ప్రభాకర్, సూర్యనారాయణ, శివ,రాజేష్, విల్సన్, మురళి, కోటేశ్వరరావు, నాయుడు, రంజిత్, వినదా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరులో ఘనంగా ఆధ్యాత్మిక శోభాయాత్ర





**ఖైరతాబాద్ సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి ),** పటాన్చెరులో ఘనంగా ఆధ్యాత్మిక శోభాయాత్ర నిమజ్జనం సాయి చందు ముధిరాజ్, ఆధ్వర్యంలో చటీమ్ రుద్ర యూత్ అసోసియేషన్, మరియు 30 మంది గణేశుని భక్తులతో 11 రోజులు పూజలు, అభిషేకాలు నిర్వహించారు.యువకులు.. శ్రీ బొజ్జ గణపయ్య స్వామి వారినీ గంగమ్మ తల్లి వాడికీ చేర్చి అలాగే శ్రీ విఘ్నేశ్వరుని 11 రోజుల స్వామి దీక్షలో ఉన్న యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, మిత్ర బృందం, వారి కుటుంబం కాలనీ వాసులు శ్రీ గణేష్ నిమజ్జనం వేడుకలలో పాల్గొన్నారు.

## గుండాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**గుండాల సెప్టెంబర్ 17 నవభూమి:** గుండాల మండలం లో సెప్టెంబర్17ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

# కాశ్మీరును విలీనమని, హైదరాబాద్‌ను విమోచనమా అనడం బీజేపీ రాజకీయానికి నిదర్శనం

■ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసుఫ్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17:,(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం సాయంత్రం మక్దుంనగర్ నాగయ్య స్తూపం దగ్గర అమరవీరులకు నివాళులు అర్పించి ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నిజాం కు,దొరల ఆగడాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్నీ సీపీఐ నిర్వహించి మొత్తం తెలంగాణ లో నిజాం అధీనంలో ఉన్న 3వేల గ్రామాలను విముక్తి చేసి,10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసి ప్రజలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి నిజాం ను వశపర్చుకునే సమయంలో ఈ ప్రాంతం ఎక్కడ కమ్యూనిస్టుల చెతిలో కి వెళ్తుందనే భయంతో అనాథను నిజాం, నెహ్రూ సర్కార్ వల్లభాయ్ పటేల్ తో సైనికులను పంపించిందేకానీనిజాంనులొంగదీసుకోవలనే ఉదేశ్యం తో రాలేదని అన్నారు.ఒక వేల నిజాం ను లొంగదీసుకుంటే నిజాం రాజును,రాజకరర్లను అరెస్టు చేయాల్సింది కానీ వారిని హైదరాబాద్ సంస్థానానికి రాజ్ ప్రముఖ్ గా నియమించి 2 కోట్లు సంవత్సర పెన్షన్ గా ఎలా చెల్లించిందని అన్నారు. నేడు బీజేపీ వాళ్ళు ముస్లిం రాజైన నిజాం ను గద్దె దించిండు కాబట్టి విమోచనం అంటునమ్మని అంటున్నారు కానీ 1952 వరకు అదే నిజాం రాజప్రముఖ్గా పరిపాలన చేసిండని ఎలా విమోచనం అంటరాని అన్నారు.రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ఆనాడు ఆర్ ఎస్ ఎస్ ఉన్నపటికీ ఇక్కడ వాళ్లే చెబుతున్నట్లు హిందు ప్రజలను ముస్లిం రాజకర్లు హింసిస్తుంటే ఆర్ ఎస్ ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ఇవ్వాళ ఆర్ ఎస్ ఎస్ 1925 లో నెలకొల్పినప్పటికి అప్పటికి అటు దేశ స్వతంత్ర ఉద్యమంలో గాని,ఇటు తెలంగాణ సాయుధ పోరాటంలో కానీ పాల్గొనకుండా మతం పేరుతో చెలామణి చేస్తూ ప్రజలకు వాస్తవ చరిత్ర తెలియకుండా చేస్తూ అబద్ధపు చరిత్రను ప్రచారం చేసుకుంటూ స్వాతంత్ర్య, తెలంగాణ అమర వీరులు చేసిన పోరాటాన్ని మత పోరాటంగా చిత్రీకరిస్తోందని విమర్శించారు. ఎన్ని అబద్దాలు ప్రచారం చేసిన వాస్తవాలు ప్రజలకు ఇంకా కళ్ళకు కట్టినట్టు చరిత్ర ఉందని,మతం పేరుతో చేసే ప్రచారం ఎల్లప్పుడూ సాగదని అన్నారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి కళాకారులుభాస్కర్, కృష్ణ,రాములు, బాలరాజ్ బాబులు పాటలు పాడగా,సీపీఐ కార్యవర్గ సభ్యులు స్వామి, హరనాథ్,శాఖ కార్యదర్శులు సదానంద్, సహదేవరెడ్డి, వెంకటేష్,సుధాకర్, శేఖర మహిళా సమాఖ్య కార్యదర్శి హైమావతి, సత్యవతి, సంధ్య,వనజసీపీఐ నాయకులు యూసుఫ్, వీరాచరి, నర్సయ్య, ఇమామ్, రాజు, ఆదిత్య, చంద్రయ్య, మధు, యాగంటి, ఎల్లయ్య, సాదిక్, నర్సింహా, తదితరులు పాల్గొనగా, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్ వందన సమర్పణలో ముగించారు.

# సాయిధ పోరాట దినోత్సవం : జెండా ఆవిష్కరణలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల దినోత్సవం సందర్భంగా ఈ రోజు బాచుపల్లి మండల పరిధిలోనీ రాజధాని స్కూల్ వద్ద సిపిఐ మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రైతులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి రైతులు, మట్టిమనుషులు సాగించిన విరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని అన్ని అన్నారు. 76వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జెండా ఎగురవేసి సాయుధ పోరాట అమరులకు నివాళులర్పించారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యప్తం చేసిందని కొనియాడారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజెపీ లబ్ధిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ విరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల అటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగి పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశీ. యాదయ్య, పరమేష్, మోహన్ రెడ్డి, కృష్ణ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బ్రహ్మేంద్ర, తెల్లా హరికృష్ణ





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి కేపీహెచ్ బీ కాలనీ రమ్య గ్రౌండ్స్ ఎల్ఐజి ప్లాట్స్ మూడవ ఫేస్ లో, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో, జగద్గిరిగుట్ట మహంకాళి టెంపుల్ లో, భవాని నగర్ బోయిన్ పల్లి పరిధిలోని వీరబ్రహ్మేంద్రస్వామి పలు ఆలయాలలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగాల సంస్థ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి బ్రహ్మేంద్ర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ హాజరై ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదం తీసుకొని, అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చామల వెంకటేశ్వర రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని పూజలో పాల్గొన్న బండి రమేష్

## హాజరైన పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో వినాయక మండపాలను కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, కూకట్పల్లి నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, జి. వి. ఆర్, జిఎస్ఎల్ పృథ్వీ, సుబ్బు నాయుడు, టైగర్ రాజేష్, శ్యామ్, హర్షవర్ధన్ రెడ్డి సునీల్, తదితరులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ప్రజల వద్దకే పాలన ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రజాభవన్ పైన జాతీయ జెండా ఆవిష్కరణ
- పట్నంలో ఘనంగా "ప్రజాపాలన దినోత్సవం" వేడుకలు





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి):** ప్రజల వద్దకే పాలన తీసుకురావడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ప్రజాభవన్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రజాభవన్ పై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి దరి చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ మంగా జగదీశ్వర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ లు ఆకుల మమత నందు, తుర్క యాంజాల్ కౌన్సిలర్ మంగమ్మ శివకుమార్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్, గడ్డ మల్లాయ గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్, మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్, రామ లింగం, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 వారసులు ఎర్ర జెండా బిడ్డలే

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**కుత్బుల్లాపూర్సె,సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి )** తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ శుభం హోటల్ దగ్గర సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించి పార్టీ జెండాని సీనియర్ నాయకులు జి వెంకన్న గారు ఆవిష్కరించినా అనంతరం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు దొరల జాగీర్దార్ల నిరంకుశ పరిపాలనపై తుపాకీ ఎక్కుపెట్టి బాంచన్ దొర కాలు మొక్కుతా అనే చేతుల తోటే బందుకు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టులదని అలాంటి చరిత్రను వక్రీకరించి కొంతమంది మతోన్మాద శక్తులు ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజల తిరుగుబాటుగా చిత్రీకరిస్తున్నారని ఇంకో బూర్జువా వర్గం తెలంగాణను విముక్తి చేసింది సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని పటేల్ సైన్యం అని వక్రీకరిస్తున్నారని తెలంగాణన విముక్తి కొరకు భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం రావి నారాయణరెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలాదేవి నల్ల నర్సింలు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ నాయకత్వంలో వీరోచిత పోరాటం చేసి నిజాం సర్కార్ మెడలు వంచి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంచి 4000 మంది





ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులేనని అలాంటి త్యాగాల్ని సమాజం గుర్తు పెట్టుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక కర్షక పేదలను సమీకరించి తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న పార్టీ మండల కమిటీ సభ్యులు పి అంజయ్య పార్టీ నాయకులుకే. శ్రీనివాస్ కరుణాకర్ దుర్గా నాయక్ భాష కృష్ణ ఏసు సత్యం తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 వారసులు కమ్యూనిస్టులే

# ఆ పోరాటం స్ఫూర్తిని ఈ తరం కొనసాగించాలి

**బూర్గంపాడు సెప్టెంబర్ 17 నవభూమి:** సెప్టెంబర్ 17న సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఎస్ కె అబిదా అధ్యక్షతన జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు చిట్యాల ఐలమ్మ ఫోటోకి సీనియర్ నాయకులు వై అప్పారావు పూలమాల వేసి ఘనంగా వీర తెలంగాణ సాయుధ పోరాటంలో మరణించిన 4000 మందికి అమరవీరులకు జోహార్లు జోహార్లు అని నినాదాలు ఇవ్వటం జరిగినది. అదేవిధంగా బత్తుల మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 3000 గ్రామాల్లో విస్తరించిందని 10 లక్షల భూమి వ్యవసాయ కార్మికులకు పేదలకు పంచిపెట్టిన కమ్యూనిస్టులని తెలిపారు. ఈ పోరాటంలో వేలాదిమంది వీర మరణం పొందారని, కమ్యూనిస్టు పార్టీ ప్రారంభమైన నాటి నుంచి పుచ్చలపల్లి సుందరయ్య చంద్ర రాజేశ్వరావు మరో ముగ్గురుతో తొలి సమావేశం జరిగిందని నిజాం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీగా 1941లో ఏర్పడిందని ఎర్రజెండా నాయకత్వంలో రైతంగం తిరుగుబాటు జరిగి ఉండకపోతే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారతదేశంలో లీనమయ్యే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఇది ఎర్రజెండా విజయమని ఆనాటి పోరాటం ఫలితంగానే తెలంగాణలో ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు.

## రూ.70 వేలు పలికిన సుభాష్ చంద్రబోస్ నగర్ గణేషుని లడ్డూ

### లడ్డు వేలం పాటలో పాల్గొన్న పొడిశెట్టి సతీష్ గౌడ్



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ కారులు రాములు గౌడ్ ఏర్పాటు చేసిన గణనాథుడిని నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామి వారి లడ్డు వేలం పాటలో పొడిశెట్టి సతీష్ గౌడ్ రూ.70 వేలకు దక్కించుకున్నారు. గణేష్ లడ్డూ దక్కించుకున్న పొడిశెట్టి సతీష్ గౌడ్ ను లడ్డు ప్రసాదంతో వినాయకుడి మండపం నుండి వారి గృహనికి డప్పు వాయిద్యాలు నడమ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు ఏరియా కమిటీ మెంబర్ రాములు గౌడ్, శ్రీనివాస్, రాజు, నరసింహ, పుట్ట మోహన్, ఆలకుంట రాముడు, రామస్వామి, పి సాయి, యాదగిరిరావు, భాస్కర్, నవీన్, స్వరూప రెడ్డి, లలిత, పార్వతమ్మ మరియు కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూ హాఫీజ్పేట్ ప్రేమ్‌నగర్‌లోని జై శ్రీ గణేశ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభాయమానంగా, ఆధ్యాత్మిక దారి పొడువునా శోభాయాత్ర

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 17 (నవభూమి ప్రతినిధి),** న్యూ హాఫీజ్పేట్ ప్రేమ్ నగర్ లోని జై శ్రీ గణేశ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శోభాయమానంగా ఆధ్యాత్మిక దారి పొడువునా శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు యువకులు.. హాఫీజ్పేట చేరు లో శ్రీ బొజ్జ గణపయ్య స్వామి వారినీ గంగమ్మ తల్లి వాడికీ చేర్చి అలాగే శ్రీ విఘ్నేశ్వరుని 11 రోజుల స్వామి దీక్షలో ఉన్న యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, వారి మిత్ర బృందం మనోజ్, సాయి కిరణ్, మనిరాజ్ , శివాజీ, భను ప్రసాద్, వికాస్, అఖిల్, శశాంక్, శరత్, మనోజ్ మరియు వారి కుటుంబం కాలనీ వాసులు శ్రీ గణేష్ నిమజ్జనం వేడుకలలో పాల్గొన్నారు







## దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు జండా ఎగురవేసిన ఎంపిపి కృష్ణవేణి కృష్ణా







**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని చైర్ పర్సన్ సుంకరి కృష్ణవేణి కృష్ణ ,జండా వందన కార్యక్రమం చేసినారు ఈ కార్యక్రమంలో కమిషనర్ కేసత్యనారాయణ రావు , గండి మైసమ్మ ఎమ్మార్వో సయ్యద్ అబ్దుల్ మతిన్ ,మున్సిపల్ మేనేజర్ ఎస్ సునంద ,మున్సిపల్ ఇంజనీర్ సురేంద్రనాయక్ మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్ , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 నవభూమి)** ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి కార్యదర్శి పిన్నంటి రాఘునాథ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా ఘనంగా నిర్వహిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులైన జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో ఎందరో అమరవీరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనమైందని తెలిపారు.ప్రతి సంవత్సరం ప్రజా పాలన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని,అలాగే తెలంగాణ ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలను తెలంగాణ ప్రజలందరికి లబ్ధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళు ,,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో వ్యక్తికి జరిమానా

**కొత్తగూడెం లీగల్ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ వాదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కూలిలైన్ కు చెందిన ఎమ్. డి. షామా ను కొత్తగూడెం గాండ్ల రాజం బస్తికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేయగా, అతని తల్లిదండ్రులను అడగగా డెలివరీ అయిన తర్వాత మాట్లాడదామని చెప్పారని, తాను డెలివరీ అయిన తర్వాత కుమారుడు కలిగాక వెళ్లి అడగగా నాకు ఇలాంటి సంబంధం లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మీ దిక్కున చోట చెప్పుకోండి అని తెలుపగా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి 2012 ఏప్రిల్ 5న ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జారే బిక్షమయ్య కేసు నమోదు చేసుకోగా, అప్పటి ఎస్సైలు సిహెచ్ మధుసూదన్ రెడ్డి, పి. దేవేందర్ రావు లు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారణ అనంతరం అబ్దుల్ మాలిక్ పై నేరం రోజువు కాగా 5000 రూపాయల జరిమానా లేదా రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను విశ్వశాంతి నిర్వహించారు. ఎమ్. డి. అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) కొత్తగూడెం త్రీ టౌన్ పి. సి.శోభన్ లు సహకరించారు.

## మౌలానా ఆజాద్ యూనివర్శిటీలో ఉచిత సివిల్స్ శిక్షణ

### మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా



**పాల్వంచ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025లో జరగనున్న ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు సన్నద్ధమౌతున్న మైనారిటీలు, యస్సీ, యస్టీ అభ్యర్థులు మహిళలు ఈ అర్హత పరీక్ష రాయవచ్చని, పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయని, మొదటిది జనరల్ స్టడీస్ పేపర్ ఆబ్జెక్టివ్ తరహాలో, రెండో పేపర్ ఎస్సే టైప్ లో ఉంటుందని అన్నారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ లను నిర్వహించి, మెరిట్ గల వారికి ఈ ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకార్యం కూడా కల్పిస్తారని అన్నారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20 వరకు manuu.gleamappstore.com లేదా www.manuu.edu.in వెబ్‌సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాలకు 8520860785 కు సంప్రదించాలని కోరారు.

## పాషా దీక్షకు సివిల్ విద్యార్థి సంపూర్ణ మద్దతు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 17 నవభూమి:** ఓల్డ్ పెన్షన్స్ స్కీం టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం 108 రోజుల పాటు ఫలహారదీక్ష చేస్తున్న ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషకు గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ ఫలహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేశారని పాష తెలిపారు. దీక్ష పూర్తయ్యే వరకు పాషా కు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు

# ఎంతోమంది మహానీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో)** :ఎంతోమంది మహానీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అందరూ కృషి చేయాలని ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్యతిథిగా విచ్చేసిన ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతం పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి డా.పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహానీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని, ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి జాప్యం లేకుండా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఋణభారంతో బ్రతుకు భారమైన తెలంగాణ రైతన్న నేడు"రైతు నేస్తం"పథకం ద్వారా అందించే రైతు ఋణమాఫీతో రైతులు గర్వంగా తలెత్తుకొని తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "మహాలక్ష్మి" పథకం ద్వారా ఇచ్చిన గ్యారెంటీలతో రాష్ట్రమంతటా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత బస్సు సౌకర్యం, "మహాలక్ష్మి" వంట గ్యాస్ సబ్సిడి పథకం ద్వారా మన జిల్లాలో 500 రూపాయలకే అర్హులైన 74వేల 457 మంది లబ్దిదారులకు నేటి వరకు ఒక లక్ష 72 వేల 393 గ్యాస్ సిలిండర్లను, గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు ఆడబిడ్డ కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరాల ద్వారా లబ్ధపొందుతున్నారు. వైద్యం అందక ఏఒక్కరి ప్రాణాలు పోకూడదనే ఆశయంతో కొత్తగా 163రకాల చికిత్సలను చేరుస్తు మొత్తం 1835 రకాల చికిత్సలు, 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు "రాజీవ్ ఆరోగ్య శ్రీ" పథకం ద్వారా సత్వర ఉచిత వైద్యం అందించడమే కాకుండా, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం క్రింద పాఠశాల విద్యార్థులకు చేసే వైద్య పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు విజ్ఞాన, నైపుణ్య, సామర్థ్యాలను పెంచుతూ విద్యార్థులను తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు ఆదర్శవంతమైన పౌరులను సమాజానికి అందించడానికై రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను రూపకల్పన చేసి వారికి బంగారు భవిష్యత్తుకై కృషి చేస్తుందన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా ఉండేందుకు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే ప్రభుత్వం ద్వారా మన జిల్లాలో 7 వందల 93 అంగన్ వాడీ కేంద్రాల ద్వారా 64 వేల 169 మంది పిల్లలకు, 9 వేల 358 మంది గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం, ఇమ్యూనైజేషన్ అందిస్తుందన్నారు. అంతే కాకుండా మహిళలు, చిన్నారుల భద్రత కోసం"టీ సేఫ్" యాప్ ద్వారా 24 గంటలు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికి అందిస్తూ సామాజిక అభివృద్ధి లో ముందుకు సాగేందుకు మీరందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారుల పాడిన తెలంగాణ గీతాలు ఆహుతులను అలరించాయి.





















# త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తాం

## ■ సాయుధపోరాట వార్షికోత్సవసభలో బాగం

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 17:** ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగిన మట్టి మనుషుల మహోన్నతపోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సైనిక చర్యవలన నిజాం రాజ్యం తెలంగాణాలో విలీనం కాలేదని, ఆపరేషన్ పోలో కమ్యూనిస్టుల పై కుట్రతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. సాయుధపోరాట 76వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను బాగం హేమంతరావు అవిష్కరించగా, పార్టీపతాకాన్ని పోటుప్రసాద్ ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం పైన పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు తాటి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక గిరిప్రసాద్భవన్లో పోటు ప్రసాద్ అధ్యక్షతనజరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ నిజాం పాలనలో అరాచకం రాజ్యమేలిందని, ఒక పక్క నిజాం సైన్యాలు, మరోపక్క జమిందారీ, జగీర్దారి గుండాలు దారుణాలకు పాల్పడేవారన్నారు. భూమి, ఆస్తిపై హక్కు నైజాం కు, వారి పాలకులకు మాత్రమే ఉండేదన్నారు. అప్పటికే ఆంధ్రమహాసభ నేతృత్వంలో గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్య వంతం చేసి ప్రజలకు రక్షణగా నిలుబడుతున్న సమయం దేశంకు స్వాతంత్ర్యం వచ్చినా నిజాం స్వతంత్రుడుగా ప్రకటించుకొని ఆజాద్ హైదరాబాదుగా కొనసాగదానినికి నిర్ణయించుకున్నాడని హేమంతరావు తెలిపారు. ఈ సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ 1947 సెప్టెంబర్ 11వ తేదీన సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చిందన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో నాలుగున్నరవేల మంది బలి అయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరింగదని 3 వేల గ్రామాలు విముక్తి అయ్యాయన్నారు. నిజాం స్వాతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నా నోరు మెదపని ప్రభుత్వం కమ్యూనిస్టుల దాటికి నిలువలేక నిజాం సైన్యం తోక ముడిచిన సమయంలో నిజాం, అప్పటి నెహ్రూ ప్రభుత్వం కలిసి ఒక అవగాహనతో కమ్యూనిస్టు వ్యతిరేక కుట్రకు పాల్పడాయని ఆయన తెలిపారు. నిజాం రాజ్యస్థానే కమ్యూనిస్టుల రాజ్యం ఏర్పడుతుందని భావించి ఆపరేషన్ పోలో నిర్వహించారని హేమంతరావు తెలిపారు. ఆపరేషన్ పోలోలో నిజాం సైన్యానికి చెందిన ఒక్కరు కూడా మరణించలేదని, పటేల్ సైన్యాలు జనరల్ చౌదరి నాయకత్వంలో కమ్యూనిస్టులనే హతమార్చాయన్నారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే నిజాం ఆజాద్ హైదరాబాదు పేరిట ఇప్పటికీ ప్రత్యేక దేశంగా కొనసాగేదని, దేశంలో విలీనం లేదు, ఇప్పటి ప్రత్యేక రాష్ట్రం ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. భూమి సమస్య తెలంగాణ పోరాటం తరువాత ఎజెండమీదకు వచ్చిందని రాజకీయపార్టీల నినాదంగా మారి భూ సంస్కరణలకు అంకురార్పణ జరిగిందన్నారు. వేశ, భాషా, సంస్కృతిలో తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మార్పుతెచిందని, ప్రశ్నించే తత్వాన్ని ఇప్పటికీ సజీవంగా నిలిపిందన్నారు. నిజాం రాజుకు రాజభరణం ఇచ్చి సరహంతకుడు ఖాసీ రజ్వీని పాకిస్తాన్కు ప్రత్యే విమానంలో సాగనంపిన నెహ్రూ ప్రభుత్వం నిజాంకు అనుకూలమా, వ్యతిరేకమా ప్రజలు ఆలోచించుకోవాలని హేమంతరావు తెలిపారు. తెలంగాణ ఊసెత్తే అర్హత బీజేపీకి లేదని స్వాతంత్ర్య పోరాటంలోను తెలంగాణ సాయుధ పోరాటంలోను కనీస పాత్రలేని బీజేపీ చరిత్రను వక్రీకరించి మతం రంగు పులిమి లబ్ది పొందేందుకు




ప్రయత్నిస్తున్నదని హేమంతరావు ఆరోపించారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా సైనిక చర్యకు పాల్పిడితే నిజాం, హిందు, జమీందారులు, జాగీర్దాలకు వ్యతిరేకంగా ముస్లింలు సహా సామాన్యజనం పోరాడితే ఇందులో మత పోరాటం ఎక్కడుందని హేమంతరావు ప్రశ్నించారు. సాయుధపోరాట వారసత్వం, తెలంగాణ విలీనం రెండు కమ్యూనిస్టులవేనని నాటి త్యాగధనుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణాలకు ప్రజలపక్షాన పునరంకితమవుతామని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముజల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి అతాదేవి, కొండపర్తిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం,శోభాయాత్రలో పాల్గొన్న శేర్‌లింగ పల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ,కొలను శ్రీనివాస్ రెడ్డి,

## గణేషుని లడ్డు వేలం.పాటలో లడ్డు దక్కించుకున్న రు. 5,20,000 కొలను భద్రారెడ్డి,

## గణేషుని లడ్డు వేలం పాటలో లడ్డును రు.3,60,000లకు దక్కించుకున్న ఫ్రణి రెడ్డి,

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** గణనాధుని వేడుకలలో భాగంగా వినాయక యూత్ అసోసియేషన్ నిజాంపేట్ పాత గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి కొలన్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన లడ్డు వేలంపాటలో స్వామి వారి ప్రసాదాన్ని పోటీపడి రు.5,20,000 రూపాయలకు కొలన్ భద్రా రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది. వారిని అభినందించి డబ్బులతో ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్, నిజాంపేట్ ప్రజలు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు గణనాధుడి వేడుకలలో భాగంగా విశ్వకర్మ కమిటీ సభ్యులు నిజాంపేట పెద్దలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన గణనాధుడి నిమజ్జనకార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది..ప్రత్యేక డప్పులతో సినిమా లైటింగ్ సెట్టింగులతో న్మార్ చప్పుల్లమధ్య నిమజ్జనశోభా యాత్రను కొలన్ శ్రీనివాసరెడ్డి ప్రారంబించారు ...ఈ సందర్భంగా జరిగిన లడ్డూ వేలం పాటలో స్వామివారి ప్రసాదాన్ని పోటీపడి 3,60,000 రూపాయలకు కె.ఫణి రెడ్డి కైవసం చేసుకోవడం జరిగింది.ఈ శోభాయాత్రకు శేరిలింగంపల్లి ఎం.ఎల్.ఏ అరెకపూడి గాంధి , ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ,ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా విశ్వకర్మ కమిటీ సభ్యులను ఇతర కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే గాంధీ ,కొలన్ శ్రీనివాసరెడ్డి కొలన్ రాజశేఖరరెడ్డి శాలువాతో సత్కరించి యువతను కొనియాడారు. మన హిందూ సంప్రదాయాలను ఈ కంప్యూటర్ యుగంలో యాంత్రిక జీవితంలో నేటితరం యువత మరచిపోకుండా ఇలాంటి పండగలు అందరితో కలిసి చేసుకోవటం మంచి పరిణామమని రాబోయే తరాలకు ఆదర్శం అని విశ్వకర్మ కమిటీ సభ్యులను మరొకసారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు నిజాంపేట్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# జెండా ఎగురవేసిన బిజేపి నాయకులు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ ( నవభూమి ప్రతినిధి)** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తా బిజెపి కార్యాలయంలో మున్సిపల్ అధ్యక్షుడు అనబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విఘ్నేష్ శ్యామ్ రావు కృష్ణారెడ్డి గోనెమల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు ఈరోజు వినాయక నిమజ్జనం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ లో స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది తెలంగాణ విమోచన దినోత్సవం సందర్బంగా బౌరంపేట వార్డ్ ఆఫీస్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి ఉపాధ్యక్షులు నల్ల రాంచంద్రరెడ్డి డి ప్రభాకర్ రెడ్డి సీతారాంరెడ్డి శంకర్ అప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు








# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా కమిషనర్ డి.సౌజన్యతో పాటు, ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి,గీతాలాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్ , రాఘవేంద్ర రావు,రాజేశ్వరి వెంగయ్య చౌదరి, గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, వెంకటరామయ్య, శ్రీ రాములు, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్ ,సీనియర్ నాయకులు, ఎన్ఎంసి ఆయా విభాగం అధికారులు సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ నిజస్వరూపం అందరికి తెలిసిందే




**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 17( నవభూమి ప్రతినిధి)** పరమాన్నం వండితే తెల్లారే దాక చల్లారలేదంట అట్ల ఉంది సంస్కారం గురించి నువ్వు మాట్లాడితే.. ఓట్ల కోసం సానుభూతి పొందేందుకు నాటకాలు ఆడినవ్ తప్ప నీ నిజస్వరూపం నియోజకవర్గ ప్రజలకు తెలియంది కాదనీ ఉద్యమకారుడు సంపత్ మాధవ్ రెడ్డి.అన్నారు.

# నిమజ్జనం సందర్భంగా భక్తులకు తాగునీరు ఏర్పాటు




**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ప్రభుత్వం వారు నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోనీటి సరఫరా శిబిరం ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించినారు హైదరాబాద్ మెట్రో పాలిటన్ నీటి సరఫరా ప్రభుత్వ ఆదేశాల మేరకు చేయడం జరిగిందని అన్నారు భక్తులు ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఏఈ ప్రేమ్ కుమార్ బి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయకుడి నిమజ్జనోత్సవం

## గణేష్ లడ్డును రు. లక్షా 22 వేలకు దక్కించుకున్న యూత్ సభ్యులు పాండాల శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ ,సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు గత తొమ్మిది రోజులుగా నవరాత్రుల విశేషపూజలు అందుకున్న నిమజ్జనోత్సవానికి తరలిచ్చారు..ఈ సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో సంఘ సేవకులు,పాండాల శ్రీనివాస్ గౌడ్ కుటుంబం పాల్గొని రూ. 1,22,000/- లడ్డును వేలం పాటలో పాడి దక్కించుకున్నారు.అనంతరం బాజా భజంత్రీల నడుమ పురవీధుల్లో ఊరేగించారు.ఐడియల్ రంగధాముని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిహెచ్.భాస్కర్ రెడ్డి,శ్రీ రామరాజు,గిరిబాబు,జగన్ ముదిరాజ్,నరేష్ రెడ్డి,తెరాల శ్రీనివాస్ గుప్తా,ఉప్పల రమేష్ గుప్తా,కూరపాటి కరుణాకర్ రాజు,బొగ్గుల సురేష్,వీరేశప్ప, నరేందర్ రాజు,బింగి శ్రీనివాస్,రాజకుమార్ సెట్,వెంకట్ రెడ్డి,పరుశరామ్,అరుణ్ గౌడ్, రామారావు, విశాల్గౌడ్, వంశీగౌడ్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

# కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు జెండా ఎగురవేసిన చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి )** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని పురపాలక సంఘం, కొంపల్లి కార్యాలయము ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.దూలపల్లి వార్డు కార్యాలయం యందు జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించబడినది. కార్యక్రమములో చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ , వైస్ చైర్-పర్సన్ రాత్లవాత్ గంగయ్య నాయక్ , మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి , మేనేజర్ ఎస్ వెంకటేశం వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛతహి సేవకార్యక్రముంలోబాగంగాప్రజాప్రతినితులు, కార్యాలయ సిబ్బంధి, కాలినీల ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయుట%శీ% జరిగింది

# ఆపదలో ఆపన్న హస్తం పాయం సుధాకర్

**గుండాల సెప్టెంబర్ 17 నవభూమి:** గుండాల మండల కేంద్రంలోని ఏపీఆర్ దగ్గర మటన్ లంక గ్రామానికి చెందిన కల్తి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు గత నెలలో అత్తగారింటికి వెళ్తున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో ఒక బాలుడు మృతి చెందిన సంగతి విధితమే. కుటుంబ సభ్యులు త్రీవ గాయాలతో హాస్పటల్లో వైద్యం అందించుకొని ఇంటికి తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. దీనితో గుండాల గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# టిఎన్జీఓస్ భవన్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**ఖైరతాబాద్ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి-** 1948, సెప్టెంబరు 17న రాచరిక పాలన నుంచి విముక్తి పొంది, ప్రజాస్వామ్య పాలనా దశకు పరివర్తన చెందిన రోజుగాసువిశాలభారతావనిలోతెలంగాణఅంతర్భాగమైన రోజు గా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకునేడు ప్రజా పాలనదినోత్సవం సందర్భంగా శ్రీ ముజీబ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శ టి ఎన్ జి ఓ స్ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో టి ఎన్ జి ఓ స్.భవన్లో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులతోజాతీయ జెండాని ఆవిష్కరించిగౌరవ వందనం సమర్పించారు.. తెలంగాణ రాష్ట్ర సాధనలోనే కాదు తెలంగాణ రాష్ట్ర సుపరిపాలనలోనూ టి ఎన్ జి ఓ స్ యూనియన్ ముందంజలో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు కర్తవ్యం నిర్వహిస్తారుమరియు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది అనితెలిపారుఈ కార్యక్రమంలో...కేంద్ర సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, కొండల్ రెడ్డి, శైలజ, శంకర్ టి ఎన్ జి ఓ స్' నగన శాఖ అధ్యక్షులు శ్రీ కె. శ్రీకాంత్, కార్యదర్శి శ్రీ పి.హరికృష్ణ, వరలక్ష్మి, దాస్,రాజు,అవినాశ్, టిఎన్జిఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి శ్రీ విక్రమ్ , బాల్ రాజు, కురాడి శ్రీను వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేసారు

# ఘనంగా హైదరాబాద్ విలీన దినోత్సవం





**హైదరాబాద్, సెప్టెంబర్ 17, నవభూమి ప్రతినిధి-** మంగళవారం హైదరాబాద్ విలీన దినోత్సవం సందర్భంగా తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో "తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు, శ్రీ రాపోలు జయప్రకాష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ విలీన పోరాటంలో పాల్గొని త్యాగాలు చేసిన మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ భారత దేశంలో విలీనం కావడానికి ముఖ్యకారకులైన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కు వారు ఘనంగా నివాళులు అర్పించారు.

# సెప్టెంబరర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

**గుండాల సెప్టెంబర్ 17 నవభూమి:** సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని, ఇది చరిత్రను వక్రీకరించడమే అని , ఇది పాలకుల ఎత్తుగడని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు అన్నారు. గుండాల మండలం యాపలగడ్డ గ్రామంలో సెప్టెంబర్ 17 విద్రోహ దినం కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు జరిగింది. ఈ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టు ఆధ్వర్యంలో పంచడం జరిగింది. ఈ పోరాటంలో 4,000 మంది అమరవీరులైనారు. తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం పోరాడాడు. చరిత్రను మరచిన బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ అమరవీరుల త్యాగాలను పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ, విలీనమని విమోచన అని ఈరోజు తన పోరాడిన పోరాటాలను పాలకులు ఈ రోజు వక్రీకరిస్తున్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సెప్టెంబర్ 17 పోరాటాన్ని విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ గుండాల మండలంలో విద్రోహ దినం పాటించడం జరిగింది.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్నగర్ బ్రాంచ్ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి) తేదీ: 17 సెప్టెంబర్ 2024-** ఈ రోజు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్నగర్ బోడుప్పల్ బ్రాంచిలలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ విద్యారత్న లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తోడుగా వైస్ ప్రిన్సిపాల్ మాధవి, నాగజ్యోతి ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమం లిలికొమటి రెడ్డి గోపాల్ రెడ్డిలిలి గారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. అనంతరం జాతీయ గీతం ఆలపించడం జరిగింది, అది విద్యార్థులందరికీ దేశభక్తి పట్ల గౌరవాన్ని కలిగించింది. తదుపరి ఆయన ప్రసంగంలో లిలికొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు తెలంగాణ విమోచన దినోత్సవ ప్రాముఖ్యతను మరియు ఆ సమయంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేశారు. తెలంగాణ విమోచన కోసం ప్రజలు చేసిన త్యాగాలు మరియు స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయం వంటి విలువలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరి బాధ్యత గురించి విద్యార్థులను అవగాహన కలిగించారు. ఆయన మాటలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు చాలా ప్రేరణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. ఉపాధ్యాయులు కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం స్వతంత్రత విలువలను పరిరక్షిస్తూ, ప్రజాస్వామ్యంపై ప్రేమను వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞతో ముగిసింది, దీనిలో సోషల్ %ూణ% ఎండీ సలాం,అరుణ మొదలైనవారు పాల్గొన్నారు

# భక్తి గీతాలు, భజన గీతాలు జానపద పాటలు అనేక సాంస్కృత కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17, నవభూమి ప్రతినిధి-** అభ్యుదయ కళారంజని బృందం చే రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు శ్రద్ధ బాద్ ప్రాంత గణేష్ ఉత్సవ సమితి భాగ్యనగర్ శ్రద్ధ బాద్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర సందర్భంగా మొ కిరాల ఉ ద్రా సీన్ జానపద ఆర్కెస్ట్రా బృందం చే భక్తి గీతాలు భజన గీతాలు జానపద పాటలు అనేక సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభ్యుదయ కళారంజని కళాకారులను అభినందించారు అభ్యుదయ కళారంజని కళాకారులైన మొకిరాల ఉద్రా సిన్ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి అభ్యుదయ కళా రంజని కళాకారులైన అన్నే మల్ల అనిల్ కుమార్, జవాజి ప్రవీణ్ ,రాము ,సుస్మిత, సైదా, నాగమణి, గిరి గిరే,రాజు, రఘు, హమీద్ కళాకారులు తమ పాటల ద్వారా భక్తులను రంజింప చేశారు శ్రద్ధ బాద్ ప్రాంత గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ డి గౌరీ శంకర్ గౌడ్ గౌర అధ్యక్షులు కామెంట్ జగన్నాథం కార్య దక్షులు బర్ల శ్రావణ్ కుమార్ గట్ల సుదర్శన్ వైస్ చైర్మన్ రాచూరి మల్లేశం ప్రధాన కార్యదర్శి గుర్రం జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు






# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

### కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జెండావిష్కరణ చేసిన సీఐ ముత్తు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ముత్తు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు రామకృష్ణ, ఇంద్రాసేనారెడ్డి, చంద్రకాంత్, దీక్షిత, ఎ ఎస్ ఐలు, కానిస్టేబుల్స్ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

### ఆవిష్కరణ చేసిన రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి పాల్గొని జెండా



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట మంగళవారం ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు, బోధకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**బూర్గంపాడు సెప్టెంబర్ 17 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఉన్న ఐటిసి పరిశ్రమ (పి ఎస్ పి డి )పేపర్ లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ మంగళవారం కమిషనర్ ఆఫ్ లెబర్, హైదరాబాద్ కి, జాయింట్ కమిషనర్ ఆఫ్ లెబర్ వరంగల్ ద్వారా (ఐ ఎన్ టి యు సి ), మిత్రపక్షాల అధ్వర్యంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు ఇవ్వడం జరిగింది

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా "విశ్వకర్మ జయంతి" వేడుకలు,



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:( నవభూమి ప్రతినిధి)** విశ్వకర్మ జయంతి నీ పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్, సూరారం డివిజన్, చింతల్ డివిజన్ లలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విభిన్న నిర్మాణ శైలులకు అధ్యుడు విశ్వకర్మ అని అన్నారు. యుగాలు మారిన విభిన్న నిర్మాణ శైలిలు అంటేనే గుర్తువచ్చే దైవం విశ్వకర్మ అని అన్నారు.

**లిజగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో.**

126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరైవీరబ్రహ్మేంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ చారి, అధ్యక్షులు శ్రీనివాస్ చారి, జనరల్ సెక్రెటరీ మనోహర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు చారి, ఉపాధ్యక్షులు తిరుపతి, శ్రీశైలం, శివరాములు, నాయకులు బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు త్రెడ్ ఆర్ట్ తో రూపొందించిన ఎమ్మెల్యే గారికి బహుకరించిన ఫోటో ఫ్రేమ్ అందరినీ ఆకట్టుకుంది.

**లిసూరారం డివిజన్ పరిధిలో...**

129 – సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ లో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, టిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, ఏవిఎస్ చారి, కేశవా చారి, వేణు, శ్రీనివాస్ చారి, నాయకులు దొడ్ల శ్రీనివాస్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

**సాయి కాలనీలో...** 128 – చింతల్ డివిజన్ సాయి కాలనీలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి, జిల్లా అధ్యక్షులు భాషంపల్లి రమేష్ చారి లు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కుల బాంధవులు కిషోర్ చారి, వెంకటేష్ చారి, కర్ణాకర్ చారి, ఉపేంద్ర చారి, రవీంద్ర చారి, బ్రహ్మాచారి, బాలబ్రహ్మాచారి, రాజు చారి, దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు











# గణేష్ పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవీ రంగారావు

### ■ ఘనంగా పూజలందుకున్న లంబోదరుడు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17, (నవభూమి ప్రతినిధి) :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గణేష్ మండపాలను స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర వెంకటేశ్వర్ నగర్, రోడ్ నెంబర్ 5 రామకృష్ణ నగర్, రోడ్ నెంబర్ 25 రిక్షా పుల్లర్స్ కాలనీ, సంతోషి మాత టెంపుల్ కమాన్ వెంకటేశ్వర నగర్ దగ్గర, రోడ్ నెంబర్ 5 వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్, సరస్వతి శిశు మందిర్ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్, మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్, మాధవరం నగర్ కాలనీ బి%డ%సి బ్లాక్, నాగదేవత టెంపుల్ చైతన్య నగర్,లలో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదే విధంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వారికి స్వామి వారి లడ్డు ప్రసాదమును అందజేశారు.

# తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచిన వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదు

■ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్బి, సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తెలంగాణతల్లిపాలాభిషేకాల్లో భాగంగా ఈరోజు గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలు, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, తెలంగాణ ప్రజల మనోభావాలను పక్కకు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసే స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హేయమైన చర్య. తెలంగాణ ఆత్మగౌరవంతో, తెలంగాణ ప్రజల మనోభావాలతో ఆడుకున్న నాయకులు అనేక మంది కాలగర్భంలో కలిసిపోయారు. రానున్న రోజుల్లో బిఆర్ ఎస్ ప్రభుత్వంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన స్థలంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటుతాం.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ బాయ్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నాయకులు చెట్ల వెంకటేష్, ఇమ్రాన్, చిన్న చౌదరి, మూసాఖాన్, తారా సింగ్, బోయిని మహేష్, సంధ్య, ఊర్మిళ, ఫౌజియా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లిసుభాష్ నగర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటును.నిరసిస్తూనిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గార్ల పిలుపు మేరకుఈరోజు సుభాష్ నగర్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్న సందర్భాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులుతదితరులుపాల్గొన్నారు. లితెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలే బుద్దిచెబుతారు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద గార్ల సూచనలు మేరకు ఈరోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ హాజరై తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అమరుల త్యాగాలను,తెలంగాణప్రజలనుఅవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, రఘూవేంద్ర రావు, జ్యోతి నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, నాయకులు సాంబ శివ రెడ్డి, దశరథ్, కుమార్ రెడ్డి, బిక్షపతి, ముత్యాలు, మేకల మధు, జలగం చంద్రయ్య, గౌస్ భాయ్, మహిళా నాయకులు సరస్వతి, మంజుల, యువ నాయకులు లింగయ్యత్ శివ, తొంట చందు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

లికాంగ్రెస్ పార్టీ మెప్పుకోసం తెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలే బుద్దిచెబుతారు: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈరోజు జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్టాప్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అమరుల త్యాగాలను, తెలంగాణప్రజలనుఅవమానించడమేనన్నారు. రాజకీయ లబ్ధి కోసం, సోనియాగాంధీ మెప్పుకోసం ముఖ్యమంత్రి ఇలాంటి పనులు చేపట్టి తెలంగాణ సమాజాన్ని అవమానించడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే సీఎం రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, సురేష్, జైహింద్, మెట్ల శ్రీను, పాపులు గౌడ్, బ్రహ్మానంద చారి, వెంకటేష్, అజం, కయుం, మల్లారెడ్డి, దాసు, విఠల్, బస్వేశ్వర్, సాయిలు, నాని,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



















# బాలాపూర్ లడ్డూ మోదీకి అంకితం

■ బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు స్థాయి ధర

■ 30లక్షల1వేయి రూపాయలకు దక్కించుకున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**బాలాపూర్ గణపతి లడ్డూ వేలంలో మరోసారి రికార్డు స్థాయి ధర పలికింది చరిత్రను తిరగరాస్తూ ఈసారి రూ.30లక్షల ఒక వేయికి లడ్డూను దక్కించుకున్నారు రంగారెడ్డి జిల్లా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ లడ్డూను దేశ ప్రధాని నరేంద్ర మోదీకి అంకితం చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన త్వరలో ఢిల్లీకి వెళ్లి లడ్డూను ఆయనకే అందిస్తానని చెప్పారు బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట తొలిసారి 1994 నుంచి జరుగుతుంది వారం పాటు స్వామివారితో పాటు పూజలందుకున్న లడ్డూను చివరి రోజు వేలం వేయడం ప్రారంభమవుతుంది బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితి వేలం పాట రూ.1116తో ప్రారంభమై క్రమంగా పెరుగుతూ రూ.30 లక్షల వద్దకు చేరుకుంది ఆ తర్వాత ఎవరూ వేలం పాట పాడేందుకు ముందుకు రాకపోవడంతో కొలను శంకర్ రెడ్డికే బాలాపూర్ లడ్డూ దక్కింది గతేడాది కూడా లడ్డూ రూ.27 లక్షల పలికిన విషయం తెలిసిందే దీంతో,గతేదాడి కంటే మూడు లక్షల ఒక్క వేయి ఎక్కువ పలికింది కాగా,బాలాపూర్ లడ్డూ వేలం అంటే తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రత్యేకమైంది లడ్డూను దక్కించుకునేందుకు ఎంతో మంది ముందుకు వస్తుంటారు ఇక, ఈ ఏదాడికి బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాట 30 ఏళ్లు





పూర్తి అయ్యింది గత 30 ఏళ్లగా వేలం ఇలా 1994లో తొలిసారి బాలాపూర్లో లడ్డూ వేలం పాట ప్రారంభమైంది తొలిసారి వేలంలో లడ్డూ రూ.450 పలికింది,1995 లో రూ.4500,2002లో రూ.లక్ష 5వేలు,2016లో రూ 14.65 లక్షలు,2017 లో 15.60లక్షలు, 2018 లో రూ.16.60లక్షలు, 2019లో రూ.17.60లక్షలు, 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు,2021లో రూ.18.90లక్షలు, 2022లో రూ.24.60లక్షలు,2023లో రూ.27లక్షలు,2024 లో రూ.30లక్షల 1వేయి,దీంతో వేలల్లో ఉండే లడ్డూ ధర లక్షలల్లో వెళ్ళింది నాటి నుంచి ప్రతి ఏడాది జరిగే వేలం పాటలో బాలాపూర్



లడ్డూ రికార్డు స్థాయిలో ధర పలుకుతుంది

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కౌన్సిలర్,బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ తదితరులు







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17: ( నవభూమి ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గార్ల పిలుపు మేరకు ఈరోజు మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా సందర్భాన్ని అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో వ్యక్తికి జరిమానా

**కొత్తగూడెం లీగల్ సెప్టెంబర్ 17 నవభూమి ప్రతినిధి:** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ వాదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే. సాయి శ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కూలిలైన్ కు చెందిన ఎమ్. డి. షామా ను కొత్తగూడెం గాండ్ల రాజ%శీ% బస్తికి చెందిన మహమ్మద్ అబ్దుల్ మాలిక్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేయగా, అతని తల్లిదండ్రులను అడగగా డెలివరీ అయిన తర్వాత మాట్లాడదామని చెప్పారని, తాను డెలివరీ అయిన తర్వాత కుమారుడు కలిగాక వెళ్లి అడగగా నాకు ఇలాంటి సంబంధం లేదు మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి ..

# కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

- బీజేపీకి అనువంత సంబంధం లేదు
- మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు
- సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత, సీనియర్ నాయకులు చింతల యాదయ్య








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల కలిసి ప్రజలపై చేపిస్తున్న దాడులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజి గూడ రాజీవ్ గృహకల్ప లో చౌదరి గూడ గ్రామాల్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట విలీన వార్షికోత్సవ సభ నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత అధ్యక్షత వహించారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సభలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత చౌదరిగూడలో జరిగిన సభలో చింతల యాదయ్యలు మాట్లాడుతూ... ఆనాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బిజెపి ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తున్నదని అన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, ఠాన్ నాయక్, షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అశువులు బాసారని అన్నారు. వీళ్లంతా కుల, మతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు, దోపిడీకి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితో పాటు మగ్దూం మొహియుద్దీన్ ఉన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. అలాంటప్పుడు హిందూ, ముస్లింల మధ్య పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో సోయబుల్లాఖాన్, షేక్ బందగి, మగ్దూం మోహినుద్దీన్, జవ్వాద్ రజ్వీ, ఆలం ఖుందుమీరి, షౌకత్ ఉస్మాని తదితర ముస్లిం నాయకులు నిజాం పైన పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రజలను పట్టిపీడించింది, వెట్టిచాకిరి చేయించుకున్న వారిలో విసునూరు రాంచంద్రారెడ్డి, జన్నారం ప్రతాప రెడ్డి లాంటి హిందువులైన జమీందారులు, జాగిర్దారులు, దొరలు, దేశ్ ముఖ్ లు, భూస్వాములు, పటేల్, పట్వారిలే మెజారిటీగా ఉన్నారని, వీరి ఆగడాలకు వ్యతిరేకంగానే ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఐక్యంగా సాగించిన పోరాటాన్ని మతం పేరుతో ఎలా వక్రీకరిస్తారని ఆయన విమర్శించారు. బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులుమితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలు వాస్తవ చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరుల త్యాగాలకు మతం రంగు పులిమే మతోన్మాద చర్యలను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన రైతాంగ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కించపరచడమేనని అన్నారు. అమరులను గుర్తు చేసుకోవడం అంటే, మతోన్మాదుల ఆగడాలకు, కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అమరులు చూపిన బాటలో పయనించడమేనని, నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు కే.అలివేల, జి. నాగమణి, సిహెచ్. అరుణ, బి. సునీత, దేవి, ఏ.రాణి, కే.అనసూర్య, ఎం.సాయమ్మ కే.రాజిరెడ్డి, ఎస్. ప్రవీణ్ ఎన్. సుబ్బయ్య, సరళ కే.పార్వతమ్మ, బి.భారతమ్మ, నవనీత, లక్ష్మి, లలిత, వాణి, రాజేశ్వరి, కే. జానకి, పుష్ప, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## రూ.45 వేలకు లడ్డును కైవసం చేసుకున్న

# తెలంగాణ రాష్ట్ర టీటీడీ సభ్యుడు రమణారెడ్డి

- మల్కాజిగిరిలో ఘనంగా సాగిన గణేష్ నిమజ్జనోత్సవాలు





**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ,గౌతమ్ నగర్ డివిజన్ అన్నపూర్ణ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో మంగళవారం జరిగిన లడ్డు వేలం పాటలో తెలంగాణ రాష్ట్ర తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు రమణారెడ్డి 45 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు. మంగళవారం వినాయక నిమజ్జనానికి చివరి రోజు కావడంతో నిర్వహించిన లడ్డు వేలంపాటలో చాలామంది పాల్గొన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన వేలం పాటలో చివరకు రమణారెడ్డి కే శ్రీ వినాయకుడి లడ్డూ ఉంది అవకాశం లభించింది ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో స్వామివారికి ఘనంగా పూజలు జరిగాయని స్వామివారి చేతిలోని లడ్డు ప్రసాదాన్ని తాను కైవసం చేసుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని రమణారెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేశారు. వేలంపాటను మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్నమల్ల నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సొసైటీ నిర్వాహకులు జగన్ ,దేవేందర్ ,బాలరాజు, దాస్, వాసు తో పాటు సొసైటీ కి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవభూమి



## శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భరత్ సింహా రెడ్డి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం లో బ్రహ్మంగారి గుట్ట వద్ద శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రాహ్మే%శీ%ద్రస్వామి వారి ఆలయం లో లిశ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞంహెూత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి యజ్ఞ మహెూత్సవ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో బీకే చారీ,శ్రీనివాస్ చారీ,సంతోష్ చారీ,బాల చారీ,రాజు,సతీష్,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,శ్రవణ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని నిమజ్జన వేడుకలు సామరస్యంగా సాగాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17: (నవభూమి** ప్రతినిధి గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుండిగల్ తాండ2లో ఎల్లమ్మ నగర్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మహా గణపతినీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి 27వ వార్డు ప్రెసిడెంట్ కోర్ర అమర్ సింగ్ నాయక్, నాయకులు శంకర్ నాయక్, ప్రేమ్ సింగ్, హనుమంతు నాయక్, నాయక్, శాంతి, మురళీ, యువ నాయకులు ప్రవీణ్ నాయక్, కుమార్ నాయక్, సోను, అరుణ్, రోహిత్, సందీప్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాడు నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభాయ్ పటేల్

# సారధ్యంలో నిజాం పాలనకు విముక్తి

- ఈనాడు రాహుల్ గాంధీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి సారధ్యంలో నయా నిజాం పాలనకు విముక్తి
- తెలంగాణా ప్రజలకు ప్రజాపాలన రుచి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- వరంగల్‌లో జరిగిన ప్రజా పాలన దినోత్సవంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







**హైదరాబాద్,సెప్టెంబర్ 17, నవభూమి ప్రతినిధి–** హైదరాబాద్ ''ఇప్పటి తరాలకు, ఇప్పటి తెలంగాణ బిడ్డలకు నిజాం కానీ నియంత కానీ, ఎట్లా ఉంటాడో, నియంతృత్వం అంటే ఎలా ఉంటుందో, నియంతల పాలనంటే, గడీల పాలన అంటే ఎలా ఉంటుందో తెలియదు. కాబట్టి వాటిని ఆచరణాత్మకంగా చూపడానికి ఒక పెద్ద మనిషి ప్రయత్నం చేసారు. విజయవంతం అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన వెంటనే ఆ పెద్ద మనిషి నయా నిజాం అయ్యాడు. నియంతలు ఎట్లా ఉంటారో ప్రజలకు పదేండ్లు చూపారు. ప్రజాస్వామ్యం పీక పిసికేసారు. తన తెలంగాణ అంటూనే ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు, ఉద్యమాలను నిషేధించారు. కాదన్నవాడిని కాలికిందేసి తొక్కేసారు. ధరణి పేరుతో భూముల్నే కాదు, ప్రాజెక్టుల్నీ కూడా పన్నుకు మట్టి అంటకుండా మింగేసారు. అవన్నీ నేను మీకు వివరించాల్సిన పనిలేదు. నాకంటే ఎక్కువగా మీరే అనుభవించారు. మీరంతా నయా నిజాం, నయా రజాకార్ల బాధితులే. ఆనాడు భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉప–ప్రధాని, హెూం మంత్రి శ్రీ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ను పంపి నిజాం పాలన నుంచి విముక్తి కల్పిస్తే, ఇప్పటి నయా నిజంను ఇంటికి పంపడానికి ఈనాడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారికి, ఇతర కాంగ్రెస్ నాయకులకు ఆ పని అప్పగించింది. వీరంతా వీరోచితంగా పోరాడితే .. డిసెంబరు 7, 2023న నయా నిజాం నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి... ప్రజాపాలన అంటే ఏమిటో ప్రజాస్వామ్యం అంటే ఏమిటో రుచి చూపిస్తున్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవం'గా నిర్వహించాలని మా ప్రభుత్వం నిర్ణయించిదని తెలియజేయడానికి సంతోషిస్తున్నా. ఈ ఉత్సవాన్ని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం.ఎందరో త్యాగధనుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నాం. ఆ త్యాగధనులందరికీ ఘన నివాళులర్పిస్తున్నా. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి... భారత్–పాక్ విభజన జరిగిన తరువాత... దేశంలో అప్పటివరకు బ్రిటీష్ వారి సహకారంతో స్వతంత్రంగా వ్యవహరించిన చాలా సంస్థానాల్లో కొన్ని భారత దేశంలో, మరి కొన్ని పాకిస్థాన్ లో విలీనం అయ్యాయి. దేనిలో విలీనం కాకుండా రజాకార్ల అండతో స్వతంత్రంగా ఉండాలనుకున్నది నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం. తెలుగు వారు ఎక్కువగా ఉండే తెలంగాణ ప్రాంతం కూడా ఈ రాజ్యంలో ప్రధాన భాగంగా ఉండేది.రజాకార్లను నిషేధించాలని కోరుతూ అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సెప్టెంబరు 7న నిజాంకు అల్టిమేటం పంపారు. కానీ నిజాం దాన్ని ఖాతరు చేయలేదు. సెప్టెంబరు 13, 1948న అప్పటి కేంద్ర హెూంమంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఆదేశాల మేరకు ఇండియన్ ఆర్మీ హైదరాబాద్ రాష్ట్రంలో ప్రవేశించింది. దాని ధాటికి తట్టుకోలేక నిజాం లొంగిపోవడంతో సెప్టెంబరు 17, 1948న హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనమైంది. ఈ పరిణామంతో తెలంగాణలో రాచరికం ముగిసిపోయి పార్లమెంటరీ ప్రాజాస్వామ్య పరిపాలన ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినప్పటికీ గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించింది. గత సంవత్సరం 2023 డిసెంబర్ 7వ తేదీన కొలువుతీరిన మన ప్రజా ప్రభుత్వం... తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమం వైపు పయనిస్తున్నది. సవాలక్ష సమస్యలు.... అప్పుల సమస్యలు ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల మనోభిష్టం మేరకు ప్రభుత్వం అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. తొలిసారి రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధ పాలన జరుగుతోంది. గడచిన పదేళ్లుగా తెలంగాణ కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడమే మా ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా భావించాం. భౌతికంగా కంచెలు తొలగించడమే కాదు... మానసిక బానిసత్వ సంకెళ్లు తెంచేశాం. పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ ఈ రోజు తెలంగాణలో ఉంది. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించాం. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నాం. లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించి... మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నాం. కార్యాచరణలు ప్రకటించి సగర్వంగా, సమున్నతంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలని ఇందిరమ్మ రాజ్యంలో మన ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నది. ప్రజా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రగతిశీల విధానాలు, ఆర్థిక క్రమశిక్షణ వల్ల గత తొమ్మిది నెలల కాలంలో చేపట్టిన తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురయ్యారు. దాదాపు 2 లక్షల మంది ప్రభావితమయ్యారు. 31 మంది మృతి చెందారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశాం. మా ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలవల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేరకు తగ్గించగలిగాం. అలాగే ముందస్తు తీసుకున్న చర్యల వల్ల 2,454 మందిని రక్షించాం. వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయ సహకారాలు అందించాం. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందించాం. వరద బాధిత కుటుంబాలకు 16,500 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి 10 వేల రూపాయల పరిహారాన్ని ఇస్తున్నాం. ఇండ్లు కూలిపోయిన, దెబ్బతిన్న వాళ్ళకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు సంబంధించి కొత్త నగర నిర్మాణమే కాదు ఉన్న నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ను ఏర్పాటు చేశాం. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ విస్తరించిన పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించాం. దీని పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, పార్కులు కబ్జాలకు గురికాకుండా హైడ్రా పని చేస్తుంది. సర్కారు ఆస్తుల పరిరక్షణతోపాటు, విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సేవలను కూడా అందించే బాధ్యత హైడ్రాకు పెట్టాం. హైడ్రా ప్రారంభించిననాటినుంచి చెరువులను ఆక్రమించిన వారిపై ఉక్కుపాదం మోపుతుంది. ఇప్పటివరకు పలుప్రాంతాలలోని చెరువులు, పార్కులలో అక్రమంగా నిర్మించిన 262 అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఫలితంగా 112 ఎకరాలకు పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్ లోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడితే, ఈ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ఎన్నికల సందర్భంలోనే చెప్పాం. మేం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నాం. ఈ రోజు అక్షరాలా అది చేసి చూపిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలన సాగిస్తున్నాం. ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం%––% అన్నారు.